Elaborated

ఋగ్వేద సంధ్యా వందనం



శ్రీరస్తు

శుభమస్తు

అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కొన్నినియమములు/సూచనలు

01. కాలనిర్ణయము: ఉషఃకాలమున / ప్రాతఃకాలమున నిద్ర లేవవలయును. - ఉషః కాలము అనగా సూర్యోదయమునకు ముందు 5 ఘడియలు. (ఘడియ అనగా 24 నిమిషములు) అనగా 4 గం.లకు తెల్లవారుజామున. - ప్రాతఃకాలము అనగా సూర్యోదయమునకు 3 ఘడియలు. అనగా సుమారు గం.4.45 ని.లకు. ఎట్టి పరిస్థితులలోను సూర్యోదయము అయిన తరువాత నిద్రించరాదు.

02. కాలకృత్యముల అనంతరము స్నానము చేయవలెను. స్నానము చేయునపుడు (దిగంబరముగా స్నానం చేయరాదు) - హరిర్నారాయణో గంగా, గంగా నారాయణో హరిః। హరిర్విశ్వరో గంగా, గంగా విశ్వరో హరి। గంగే చ యమునేచైవ గోదావరీ సరస్వతీ। నర్మదే సింధు కావేరి, జలేస్మిన్ సన్నిధిం కురు। కావేరీ తుంగభద్రాచ, కృష్ణవేణీ చ గౌతమీ। భాగీరథీ ఇతి విఖ్యాతః పంచగంగా ప్రకీర్తితా। స్నానకాలే పఠేన్నిత్యం మహాపాతకనాశనమ్।(అనుచూ స్నానము చేయవలెను) అపవిత్రః పవిత్రోవా, సర్వావస్థాంగతో పివా యస్స్మరే త్పుండరీకాక్షం, సబాహ్యాంభ్యంతరశ్శుచిః.పుండరీకాక్ష!పుండరీకాక్ష!!పుండరీకాక్ష!!!(అని శిరస్సుపై నీరు చల్లుకొనవలెను).

03. తిథి నిర్ణయము: ఒక్కొక్క దినమునందు రెండేసి తిథులు ఉండవచ్చును. కాని నిత్యకర్మలు చేయునప్పుడు సూర్యోదయాది-ప్రాతః కాలమునందు గల తిథ్యాదులనే గ్రహించి సంకల్పము నందు చెప్పవలెను. ఒకవేళ మరునాటికి తరువాత తిథి ఉండక తెల్లవారుజాముననే పూర్తి అయినయెడల, ఆనాటి తిథియేదో చెప్పి అనంతరం తిథియేదో చెప్పవలెను. ఉదా: సోమవారం ఉదయం సప్తమి 6.50 వరకు ఉన్నది. మరునాడు మంగళవారం అష్టమి తెల్లవారుజామున గం.5.15 ని.కే పూర్తి అయినది. అప్పుడు మంగళవారం నవమి తిథియే. అట్టి సందర్భములలో సప్తమి తిథి సమయంలో సంధ్యావందనము చేయునప్పుడు సప్తమ్యాం అనంతర అష్టమ్యాం అనియు, అష్టమి తిథియందు సంధ్యావందనము చేయునప్పుడు సప్తమ్యాం తత్కాల అష్టమ్యాం అనియు చెప్పుకొనవలెను.

04. విభూతిధారణ: విభూతి భస్మమును ఎడమ అరచేతిలోనికి వేసుకొని, నీటిచుక్కలతో తడిపి - "ఊర్ధ్వ పుండ్రం మృదా కుర్యాద్ భస్మనా తు త్రిపుండ్రకమ్।ఉభయం చందనే నైవ అభ్యంగోత్సవ రాత్రిషు" అని పఠించుచు నుదుట అడ్డముగను, దండ చేతులయందు, ముంజేతులయందు, భుజములయందు, ఎదురురొమ్ము, పొట్టయందు, నడుమ వెనుక భాగము ఇరువైపుల ధరించవలెను. సాయంకాలము తడుపక పొడి విభూతిని ధరించవలెను.

05. కుంకుమధారణ: శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే, శివే సర్వార్థసాధకే। శరణ్యే త్రియంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥ అని పఠించుచు నుదుట నుంచుకొనవలెను.

06. మడివస్త్రము: ఉదికి ఆరవేసిన మడి వస్త్రమునుగాని, ధావళీగాని, పట్టుబట్టగాని ధరించవలెను. (వీనితో భోజనము చేయరాదు). (ధావళీ, పట్టు వస్త్రములను ముమ్మారు విదలించి ధరించవలెను) - సాయంకాలము ఉదికిన వస్త్రము చాలును.

(68వ పుట చూడుము)

ఓం శ్రీరస్తు **శుభమస్తు** **అవిఘ్నమస్తు**

ఓం శ్రీ లక్ష్మీమహాగణాధిపతయే నమః **ఓం శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః**

ఋగ్వేద సంధ్యావందనమ్

(ప్రాతః కాలమునందు - మధ్యాహ్నకాలమునందు - సాయంకాలమునందు సూర్యాభిముఖముగా - తూర్పు లేదా ఉత్తర దిశగా - ముఖముచేసి ఏదేని అసనముపై కూర్చొని భస్మధారణ[1] లేదా తిలకధారణ చేసిన పిదప ఉద్ధరిణిలో నీరు తీసుకొని శిరస్సున, శరీరముపై ముమ్మాఱు మార్జనము చేసికొనుచు ఈ క్రింది మంత్రమును పఠింపవలెను.)

హరిః ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం
(సర్వా ఽవ స్థాం) గతో ఽపి వా।
య స్స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః॥

అతినీలఘనశ్యామం నలినాయతలోచనమ్।
స్మరామి పుండరీకాక్షం తేన స్నాతో భవామ్యహమ్॥

గోవిందేతి సదా స్నానం గోవిందేతి సదా జపమ్
గోవిందేతి సదా ధ్యానం సదా గోవింద కీర్తనమ్ ॥
పుణ్డరీకాక్ష! పుణ్డరీకాక్ష!! పుణ్డరీకాక్ష!!!

ఆచమ్య: **(పురాణాచమనం కృత్వా, తతః స్మృత్యాచమనం కృత్వా)**

(కుడిచేతి బొటనవ్రేలును నడిమివ్రేలి మొదటికి తగులునట్లుగా వంచి, దానిమీదికి చూపుడువ్రేలును వంచి పట్టినచో గోకర్ణాకృతిగా ఏర్పడు అరచేతిలో ఉద్ధరిణెడు నీటిని పోసికొని, ఈ క్రింద పేర్కొనబడిన విధముగా మూడు వేళలలో, ఆయా మంత్రములతో అభిమంత్రించి త్రాగవలెను.)

---

[1]శ్లో॥శ్రీకరంచ పవిత్రంచ శోకరోగనివారణమ్। లోకే వశీకరం పుంసాం భస్మత్రైలోక్య పావనమ్॥

[1]ఊర్ధ్వ పుండ్రం మృదా కుర్యాద్ భస్మనా తు త్రిపుండ్రకమ్। ఉభయం చందనే నైవ అభ్యంగోత్సవ రాత్రిషు॥

పురాణాచమనము:

ఓం కేశవాయ స్వాహా (అని మూడుమార్లు ఆచమించవలెను)
ఓం నారాయణాయ స్వాహా ”
ఓం మాధవాయ స్వాహా ”
ఓం గోవిందాయ నమః (అరచేతులు రెంటిని కడుగు కొనవలెను)
ఓం విష్ణవే నమః ”
ఓం మధుసూదనాయ నమః (అని బొటనవ్రేలితో పై పెదవిని, తర్వాత
ఓం త్రివిక్రమాయ నమః క్రింది పెదవిని తుడుచుకొనవలెను)
ఓం వామనాయ నమః (అని శిరమున రెండు మార్లు నీళ్ళు చల్లుకొనవలెను)
ఓం శ్రీధరాయ నమః ”
ఓం హృషీకేశాయ నమః (అని ఎడమచేతిపై నీరు చల్లుకొనవలెను)
ఓం పద్మనాభాయ నమః ”
ఓం దామోదరాయ నమః (అని శిరస్సుపై నీళ్ళు చల్లుకొనవలెను)
ఓం సంకర్షణాయ నమః(అని చేతివ్రేళ్ళను గిన్నెవలె చేసి వ్రేళ్ళ మూలములతో గడ్డమును స్పృశించవలెను)
ఓం వాసుదేవాయ నమః (అని బొటన, ఉంగరపు వ్రేళ్లతో
ఓం ప్రద్యుమ్నాయ నమః నేత్రములను తాకవలెను)
ఓం అనిరుద్ధాయ నమః (అని బొటన,చూపుడు వ్రేళ్ళతో
ఓం పురుషోత్తమాయ నమః ముక్కు రంధ్రములను తాకవలెను)

వినియోగః* :(వేదమంత్రముల వినియోగమునకు ముందు, ఆయా మంత్రములకు సంబంధించిన ఋషి, ఛందస్సు, దేవతల స్మరణము నిర్దిష్టముగా చేయవలయును. అది శాస్త్రీయము. ఋషిఋణ విమోచనము అనుమాట గమనార్హము. వినియోగమునందు జలమును విడువ వలసిన పనిలేదు.)

ఓం అధోక్షజాయ నమః (అని బొటన, చిటికిన వ్రేళ్లతో
ఓం నారసింహాయ నమః చెవులను తాకవలెను)
ఓం అచ్యుతాయ నమః (అని బొటన, మధ్య వ్రేళ్లతో నాభిని తాకవలెను)
ఓం జనార్దనాయ నమః (అని వ్రేళ్ళకొనలతో వక్షఃస్థలమును తాకవలెను)
ఓం ఉపేంద్రాయ నమః (అని వ్రేళ్ళకొనలతో శిరమును తాకవలెను)
ఓం హరయే నమః (అని ముకుళిత హస్తముతో కుడి, ఎడమ
ఓం శ్రీకృష్ణాయ నమః బాహుమూలము (భుజము) లను తాకవలెను)
ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

(ఈ విధముగా ఆచమనము చేసిన యెడల శ్రీమన్నారాయణునితో సమానుడగును)

స్మృత్యాచమనము (స్మార్తాచమనము):

లక్షణం:- త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియా ణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥

01. త్రిరాచామేత్ హృదయఙ్గ మాభిరద్భిః ॥

జలమును తీసికొని స్వాహా, స్వాహా, స్వాహా అని మూడు మార్లు ఆచమించవలెను. జలము గొంతులోనికి దిగి హృదయస్థానము చేరినట్లు తోచిన తర్వాతనే మరల ఆచమింపవలెను. ఇట్లు ముమ్మారు ఆచమింపవలెను.

02. త్రిరోష్ఠౌ పరిమృజేత్ ॥ (ద్విరిత్యేకే)

పిదప (అంగుష్ఠమూలమున కుడి బొటనవ్రేలి క్రింది భాగముతో) పెదవులు మూడు సార్లు తుడుచుకొనవలెను. (రెండు సార్లు అని కొందరు చెప్పెదరు.)

03. సకృదుపస్పృశేత్ ॥ (ద్విరిత్యేకే)

మధ్యమ-అనామికలతో పెదవులు ఒకసారి తుడుచుకొనవలెను.(రెండుసార్లు అని కొందరు అనెదరు)

04. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిరశ్చ ॥

కుడిచేతితో ఎడమ అరచేతిపై, రెండు పాదముల మీద, శిరముపై నీళ్ళు చల్లుకొనవలెను.

05. ఇంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ, నాసికే శ్రోత్రే చ ॥

(అంగుష్ఠ-అనామికలతో) నేత్రములను, (అంగుష్ఠ-తర్జనులతో) ముక్కు రంధ్రములను, (అంగుష్ఠ-కనిష్ఠికలతో) చెవులను స్పృశింపవలెను.

06. అథాప ఉపస్పృశేత్ ॥ (పిదప అరచేతులను ముందు వెనుక భాగములను తుడువవలెను.) (ఈ ఆచమనమును సంధ్యావందన ప్రారంభమున, పురాణాచమనమునకు పిదప మరియు మధ్య, మధ్యన చేయవలసి యుండును.)

(ఈ క్రింది మంత్రమును పఠించి ఆసనము క్రింద భూమిని స్పృశించి చక్కగా కూర్చొనవలెను)

ఆసన మన్త్రస్య పృథివ్యాః (పృథ్వీతిమంత్రస్య) మేరుపృష్ఠ ఋషిః। కూర్మోదేవతా। సుతలం ఛందః ఆసనే వినియోగః

---

*ప్రాణాయామ విధి

మనస్సును నిర్మలముగా నుంచికొని, గాయత్రీ దేవియందు మనస్సును నిలిపియుంచవలెను. ముందుగా వెన్ను, కంఠము, శిరస్సు మూడింటిని నిటారుగా ఏకదండము వలె నిలిపి కూర్చుండవలెను. కుడిచేతి అంగుష్ఠము (బొటనవ్రేలి) తో కుడిముక్కును మూసి, ఎడమ ముక్కుద్వారా నెమ్మదిగా గాలి పీల్చుచూ ప్రాణాయామ మంత్రమును ధ్యానపూర్వకముగా మనస్సుతో చదువుతూ "పూరకము" చేయవలెను. తర్వాత అనామిక, కనిష్ఠిక వ్రేళ్ళతో ఎడమ ముక్కు రంధ్రమును మూసి ఉంచవలెను. ఇప్పుడు మానసికముగా ప్రాణాయామ మంత్రమును పఠించవలెను. రెండు ముక్కు రంధ్రములు మూయబడి శ్వాసను నిలిపి ఉంచుటను "కుంభకము" అందురు. అనంతరము కుడి ముక్కును మూసి ఉంచిన బొటనవ్రేలును తొలగించి, నెమ్మది నెమ్మదిగా ఒకమారు ప్రాణాయామ మంత్రమును మానసికముగా చెప్పుచూ శ్వాసను వదలిపెట్ట వలెను. శ్వాసను వదలిపెట్టు క్రియను "రేచకము" అని అందురు. పూరకము, కుంభకము, రేచకము అను మూడు కర్మలను ఒకసారి చేయుటను ఒక ప్రాణాయామమని అందురు.

*ఓం కూర్మాసనాయ నమః ఓం అనన్తాసనాయ నమః
ఓమ్, పృథ్వి! త్వయా ధృతా లోక దేవి! త్వం విష్ణునా ధృతా।
త్వం చ ధారయ మాం దేవి! పవిత్రం కురు చాసనమ్।
(ఈ క్రింది మంత్రమును పఠించుచు భూతములను వెడలగొట్టుచున్నట్లు భావింపవలెను)
(చేతిలోనికి నీరు తీసికొని వాసనజూచి కుడిచేతి ప్రక్కగా వెనుకకు నీరు విసరవలెను)

భూతోచ్చాటనమ్:

శ్లో॥ ఆపసర్పంతు యే భూతా యే భూతా భూమి సంస్థితాః।
యే భూతా విఘ్నకర్తారః తే నశ్యంతు శివాజ్ఞయా॥
ఉత్తిష్ఠంతు భూతపిశాచాః య ఏతే భూమిభారకాః।
ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామం:

ఓం ప్రణవస్యపరబ్రహ్మఋషిః పరమాత్మాదేవతా
దేవీ గాయత్రీ ఛందః । ప్రాణాయామే వినియోగః॥ *
ఓం భూః – ఓం భువః – ఓం సువః – ఓం మహః – ఓం జనః – ఓం తపః – ఓం సత్యం – ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ – ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ।

గాయత్రీ మంత్ర ప్రతిపదార్థము: ఓం = సర్వపరిపూర్ణమైన పరబ్రహ్మస్వరూపమైనదియు, భూః = సత్ – సత్స్వరూపమైనదియు, భువః = చిత్ – చిత్స్వరూపమైనదియు, స్వః = ఆనంద స్వరూపమైనదియు, దేవస్య = స్వయంజ్యోతి స్వరూపమైనదియు, సవితుః = సృష్టి, స్థితి, లయ కారణమైనదియు, (బ్రహ్మాత్మకమైనదియు), వరేణ్యమ్ = శ్రేష్ఠమైన, (విష్ణ్వాత్మకమైనదియు) భర్గః = అజ్ఞానమనెడు చీకటిని పోగొట్టునదియునగు, (శివాత్మకమైనదియు) యః = ఏ తేజస్సు (అయితే), నః = మా యొక్క ధియః = బుద్ధులను, ప్రచోదయాత్ = ప్రేరింపించు చున్నదో, తత్ = ఆ బ్రహ్మతేజస్సును (మేము), ధీమహి = ధ్యానము చేసెదము.

దేశకాల సంకీర్తన పూర్వక సంకల్పము

శ్రీ గోవిన్ద! గోవిన్ద! గోవిన్ద! శుభాభ్యుదయార్థం చ శుభే శోభనే మంగళే ముహూర్తే శ్రీ శివశివశంభోరాజ్ఞయా ప్రవర్తమానస్య / శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః, ద్వితీయపరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, అష్టావింశ న్మహాయుగే, కలియుగే, ప్రథమపాదే, అత్ర పృథివ్యాం, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (తాము ఉన్న ప్రదేశము “శ్రీశైలమునకు” ఏ దిక్కున ఉన్నదో - ఈశాన్య ప్రదేశే (కోస్తా జిల్లాలవారు) వాయువ్య ప్రదేశే (హైదరాబాదు ప్రాంతం వారు) ఆగ్నేయ దిగ్భాగే (మదరాసు ప్రాంతంవారు) కృష్ణా గోదావరీ ర్మధ్యదేశే (ఏ ఏ నదుల మధ్యన ఉన్నదో అవి మార్చుకొని చెప్పవలెను) శ్రీ మహాలక్ష్మీ నివాస స్వగృహే, / శోభనగృహే సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర చరణ సన్నిధౌ అస్మిన్

<u>ఋతువులు</u>

చైత్రము, వైశాఖము - వసంత ఋతౌ
జేష్టము, ఆషాడము - గ్రీష్మ ఋతౌ
శ్రావణము, భాద్రపదము - వర్ష ఋతౌ
ఆశ్వయుజము, కార్తీకము - శరదృతౌ
మార్గశిరము, పుష్యము - హేమంత ఋతౌ
మాఘము, పాల్గుణము - శిశర ఋతౌ

<u>వారములు</u>

ఆదివారము - భాను(రవి) వాసరే
సోమవారము - ఇందు వాసరే
మంగళవారము - భౌమ(కుజ) వాసరే
బుధవారము - సౌమ్య వాసరే
గురువారము - బృహస్పతి(గురు) వాసరే
శుక్రవారము - భృగు వాసరే
శనివారము - స్థిర(మంద) వాసరే

<u>తిథులు</u>

పాడ్యమి - ప్రతిపత్తిథౌ; విదయ - ద్వితీయాయాం; తదియ - తృతీయాయాం; చవితి - చతుర్థ్యాం; పంచమి - పంచమ్యాం; షష్ఠి - షష్ఠ్యాం; సప్తమి - సప్తమ్యాం; అష్టమి - అష్టమ్యాం; నవమి - నవమ్యాం; దశమి - దశమ్యాం; ఏకాదశి - ఏకాదశమ్యాం; ద్వాదశి - ద్వాదశమ్యాం; త్రయోదశి - త్రయోదశమ్యాం; చతుర్దశి - చతుర్దశమ్యాం; పౌర్ణమి - పూర్ణిమాయాం; అమావాస్య - అమావస్యాయాం॥

వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన (జరుగుచున్న సంవత్సరం, ఆయనము, ఋతువు, నెల, పక్షము, తిథి, వారము చెప్పవలెను.) ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే స్వస్తి శ్రీ .... నామ సంవత్సరే, ఉత్తరాయణే / దక్షిణాయనే ....ఋతౌ, ...మాసే శుక్ల పక్షే / కృష్ణ పక్షే .... తిథౌ .... వాసరే శుభవాసరే శుభ నక్షత్రే శుభయోగే, శుభకరణే ఏవం గ్రహ గుణ విశేషణ విశిష్టాయాం ఆస్యాం శుభతిథౌ, శ్రీమాన్........... గోత్రః .... శర్మాభిధేయోహం శ్రీమతః .... గోత్రస్య .... శర్మాబిధేయస్య ఓం ఓం ఓం మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః (మాధ్యాహ్నిక-సాయం) సంధ్యాముపాసిష్యే. ఇతి సంకల్ప్య. (ఎడమ చేత ఉద్ధరిణితో పాత్రలోని నీటిని తీసుకుని కుడిచేతిలో పోసుకుని దేవతీర్థము ద్వారా పళ్లెములో వదలవలెను)

ప్రథమ మార్జనం. (త్రికాల సంధ్యలయందు ఒకేవిధము)

ఆపోహిష్ఠేతి తిసృణాం సింధుద్వీపఋషిః - పరమాత్మా దేవతా - గాయత్రీచ్ఛందః - మార్జనేవినియోగః.

లేదా

ఆపోహిష్ఠేతి తృచస్యాంబరీషః సింధుద్వీపఋషిః।
ఆపో దేవతా। గాయత్రీ ఛందః। మార్జనే వినియోగః॥

(ఉద్ధరిణిలో నీరు తీసికొని, ఎడమచేత పట్టుకొని ప్రతి మంత్రము చివర ఒకసారి కుడిచేతి బొటన, మధ్యమ, ఉంగరపు వ్రేళ్ళతో శిరముపై జలమును మార్జనము చేసికొనవలెను. 8వ మంత్రమునకు మాత్రము నీటిని పాదములపై చల్లుకొనవలెను.)

01.ఓం ఆపో హి ష్ఠా మయోభువః, 02.ఓం తా న ఊర్జే దధాతన, 03.ఓం మహే రణాయ చక్షసే, 04.ఓం యో వ శ్శివతమో రసః 05. ఓం తస్య భాజయతే హ నః, 06. ఓం ఉశతీరివ మాతరః 07.ఓం తస్మా అరం గమామ వః, 08. *ఓం యస్య క్షయాయ జిన్వథ*

09. ఓం ఆపో జనయథా చ నః॥

ఓం భూర్భువః స్వః। తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్ – ఇత్యాత్మానం జలేన పరిషిచ్య.

(అనుచు మిగిలిన జలమును పళ్ళెములో విడువవలెను)

మన్త్రాచమనమ్:

(కుడిచేతి బొటనవ్రేలును నడిమివ్రేలి మొదటికి తగులునట్లుగా వంచి, దానిమీదికి చూపుడువ్రేలును వంచి పట్టినచో గోకర్ణాకృతిగా ఏర్పడు అరచేతిలో ఉద్ధరిణెడు నీటిని పోసికొని, ఈ క్రింద పేర్కొన బడిన విధముగా మూడు వేళలలో, ఆయా మంత్రములతో అభిమంత్రించి త్రాగవలెను.)

01. ప్రాతఃకాల మంత్రాచమనము

సూర్యశ్చేత్యస్య మంత్రస్య – యాజ్ఞవల్క్యోపనిషద ఋషిః – సూర్యమామన్యు మన్యు పతయో రాత్రిర్దేవతాః – ప్రకృతిశ్ఛందః – మంత్రాపః ప్రాశనే వినియోగః॥

"ఓం సూర్యశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః । పాపేభ్యో రక్షన్తామ్। యద్రాత్ర్యా పాపమకార్షమ్। మనసా

వాచా హస్తాభ్యామ్। పద్భ్యా ముదరేణ శిశ్నా। రాత్రిస్తదవలుంపతు। యత్కించ దురితం మయి। ఇద మహం మా మమృత యోనౌ। సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా॥” (ఇతి జలం పీత్వా)

02. మాధ్యాహ్నిక మంత్రాచమనము.

ఆపః పునన్త్విత్యస్య మంత్రస్య - పూతఋషిః। పూతా(ఆపో) దేవతా అష్టిచ్ఛందః - అభ్యంతరః శుద్ధ్యర్థం అపాం ప్రాశనే వినియోగః॥

“ఓం ఆపః పునంతు పృథివీం, పృథివీ పూతా పునాతు మామ్। పునంతు బ్రహ్మణస్పతి ర్బ్రహ్మ పూతా పునాతు మామ్। యదుచ్ఛిష్ట మభోజ్యం యద్వా దుశ్చరితం మమః। సర్వం పునంతుమా మాపో ఽసతాం చ ప్రతిగ్రహగ్గ్ స్వాహా॥” (ఇతి జలం పీత్వా).

03. సాయంకాల మంత్రాచమనము.

అగ్ని శ్చేత్యస్య మంత్రస్య। యాజ్ఞ్యవల్క్యోపనిషద ఋషిః। అగ్నిమన్యు మన్యుపతిర్దేవతాః। ప్రకృతిశ్ఛందః మంత్రాచమనే వినియోగః॥

“ఓం అగ్నిశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యు కృతేభ్యః। పాపేభ్యో రక్షన్తాం। యదహ్నా పాపమకార్షమ్। మనసా వాచా హస్తాభ్యామ్। పద్భ్యా ముదరేణ శిశ్నా। ఆహస్తదవలుంమ్పతు। యత్కించ దురితంమయి। ఇదమహం మామమృత యోనౌ। సత్యేజ్యోతిషి జుహోమి స్వాహా॥” (ఇతి జలం పీత్వా)

(॥ ఆచమ్య ॥ స్మృత్యాచమనద్వయం కృత్వా ॥)

(స్మృత్యాచమనము (స్మార్తాచమనము): (2 సార్లు)

లక్షణం:- త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియా ణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥

01. త్రిరాచామేత్ హృదయఙ్గ మాభిరద్భిః ॥
జలమును తీసికొని స్వాహా, స్వాహా, స్వాహా అని మూడు మార్లు ఆచమించవలెను. జలము గొంతులోనికి దిగి హృదయస్థానము చేరినట్లు తోచిన తర్వాతనే మరల ఆచమింపవలెను. ఇట్లు ముమ్మారు ఆచమింపవలెను.

02. త్రిరోష్ఠౌ పరిమృజేత్ ॥ (ద్విరిత్యేకే)
పిదప (అంగుష్ఠమూలమున కుడి బొటనవ్రేలి క్రింది భాగముతో) పెదవులు మూడు సార్లు తుడుచుకొనవలెను. (రెండు సార్లు అని కొందరు చెప్పెదరు.)

03. సకృదుపస్పృశేత్ ॥ (ద్విరిత్యేకే)
మధ్యమ-అనామికలతో పెదవులు ఒకసారి తుడుచుకొనవలెను.(రెండుసార్లు అని కొందరు అనెదరు)

04. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిరశ్చ ॥
కుడిచేతితో ఎడమ అరచేతిపై, రెండు పాదముల మీద, శిరముపై నీళ్ళు చల్లుకొనవలెను.

05. ఇంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ, నాసికే శ్రోత్రే చ ॥
(అంగుష్ఠ-అనామికలతో) నేత్రములను, (అంగుష్ఠ-తర్జనులతో) ముక్కు రంధ్రములను, (అంగుష్ఠ-కనిష్ఠికలతో) చెవులను స్పృశింపవలెను.

06. అథాప ఉపస్పృశేత్ ॥ (పిదప అరచేతులను ముందు వెనుక భాగములను తుడువవలెను.)

పునర్మార్జనము (ద్వితీయ మార్జనమ్)

(త్రికాల సంధ్యలయందు ఒకేవిధము)

ఆపోహిష్ఠేతి తిసృణాం సింధుద్వీప ఋషిః - పరమాత్మా దేవతా - గాయత్రీచ్ఛందః - పునర్మార్జనేవినియోగః॥

లేదా ఆపోహిష్ఠేతి నవర్చస్య సూక్తస్య।
సింధుద్వీపో అంబరీషో వా ఋషిః।

అపో (పరమాత్మా) దేవతా। గాయత్రీ ఛందః। ద్వ్యనుష్టుబంతం। పంచమీ వర్ధమానా సప్తమీ ప్రతిష్ఠా। అంతే ద్వే అనుష్టుభౌ। మార్జనే వినియోగః॥

(ఉద్ధరిణిలో నీరు తీసికొని, ఎడమచేత పట్టుకొని ప్రతి మంత్రము చివర ఒకసారి కుడిచేతి బొటన, మధ్యమ, ఉంగరపు వ్రేళ్ళతో శిరముపై జలమును మార్జనము చేసికొనవలెను. 8వ మంత్రమునకు మాత్రము నీటిని పాదములపై చల్లుకొనవలెను. మిగిలిన జలమును పళ్ళెములో విడువవలెను)

01.ఓం ఆపో హి ష్ఠా మయోభువః, 02.ఓం తా న ఊర్జే దధాతన,
03.ఓం మహే రణాయ చక్షసే, 04.ఓం యో వ శ్శివతమో రసః
05. ఓం తస్య భాజయతే హ నః, 06. ఓం ఉశతీరివ మాతరః
07.ఓం తస్మా అరం గమామ వః,08.<u>*ఓం యస్య క్షయాయ జిన్వథ*</u>
09. ఓం ఆపో జనయథా చ నః॥

(ఉద్ధరిణిలో నీరు తీసికొని, ఎడమచేత పట్టుకొని ఈ క్రింది మంత్రముతో కూడా కుడిచేతి బొటన వ్రేళితో శిరముపై జలమును మార్జనము చేసికొనవలెను. మిగిలిన జలమును పళ్ళెములో విడువవలెను)

శన్నో దేవీ రభిష్టయ అపో భవంతు పీత యే। శంయోరభి స్రవంతునః। ఈశానా వార్యాణాం క్షయంతీశ్చ ర్షణీనామ్।

అపోయాచామి భేషజం। ఆప్సు మే సోమో అబ్రవీద్। అంతః ర్విశ్వాని భేషజా। అగ్నిం చ విశ్వ శంభువమ్। ఆపశ్చ విశ్వ (ఆపఃప్రణీత) భేషజం। వరూధం తన్వనిః హేమమ జ్యోక్చ సూర్యం దృశే। ఇదమాపః ప్రవహత। యత్కించ దురితం మయి। యద్వాహ మభిదుద్రోహ యద్వా శేఫ ఉతామృతమ్। అపో అద్యాన్వ చారిషం రసేన సమగస్మహి పయస్వా నగ్న ఆగహి తం మా సస్మృజ వర్చసా। సస్మృషీ స్తదపసో దివానక్తం చ సస్మృషీహి వరేణ్య కతు రహ మాదేవీ రవసేహువే ఆపోమాం రక్షంతు॥

పాప (పురుష) విమోచన మంత్రః (త్రికాల సంధ్యలయందు ఒకేవిధము)

(కుడిచేతిలో జలమును తీసికొని, క్రిందిమంత్రమును పఠించి, ఎడమ ముక్కుశ్వాసను నిలిపి, అ జలములోనికి కుడి ముక్కులోనుండి పాపపురుషుని నిఃశ్వాసరూపముగ విడిచి తనకు ఎడమవైపున ఆ జలమును విసర్జింపవలెను - అట్టి జలమును తిరిగి చూడకూడదు)

భద్రన్న ఇత్యస్యమన్త్రస్య - ఐంద్ర విమద ఋషిః -
అగ్నిః పరమాత్మాదేవతా - ఏకపదా విరాట్ఛందః।
భద్రంనో అపివాదయతమనః॥

ఋతంచ సత్యంచేత్యస్య(మంత్రస్య) సూక్తస్య అఘమర్షణ ఋషిః - భావవృతో దేవతా అనుష్టుప్ ఛందః - అఘమర్షణే (మమ పాప పురుష జల విసర్జనే) వినియోగః

"ఓం ఋతం చ సత్యం చాభీద్ధాత్తపసో౽ధ్య జాయత తతో రాత్ర్య రజాయత తత స్సముద్రో అర్ణవః। సముద్రాదర్ణవాదధి

సంవత్సరో అజాయత। అహోరాత్రాణి విదధద్విశ్వస్య మిషతో వశీ సూర్యాచంద్రమసౌ ధాతా యథా పూర్వమకల్పయత్ – దివం చ పృథివీం చాన్తరిక్ష మథోసువః।" (నీరు వదలవలెను)

(ఇతి చుళకిత తీర్థమాఘ్రాయ మలమోచనం కుర్వర్విప్రజ్యః

॥ ఆచమ్య ॥ (స్మృత్యాచమనం కృత్వా) ॥ ప్రాణానాయమ్య ॥

లక్షణం:– త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియా ణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥

01. త్రిరాచామేత్ హృదయఙ్గ మాభిరద్భిః ॥

జలమును తీసికొని స్వాహా, స్వాహా, స్వాహా అని మూడు మార్లు ఆచమించవలెను. జలము గొంతులోనికి దిగి హృదయస్థానము చేరినట్లు తోచిన తర్వాతనే మరల ఆచమింపవలెను. ఇట్లు ముమ్మారు ఆచమింపవలెను.

02. త్రిరోష్ఠౌ పరిమృజేత్ ॥ (ద్విరిత్యేకే)

పిదప (అంగుష్ఠమూలమున కుడి బొటనవ్రేలి క్రింది భాగముతో) పెదవులు మూడు సార్లు తుడుచుకొనవలెను. (రెండు సార్లు అని కొందరు చెప్పెదరు.)

03. సకృదుపస్పృశేత్ ॥ (ద్విరిత్యేకే)

మధ్యమ–అనామికలతో పెదవులు ఒకసారి తుడుచుకొనవలెను.(రెండుసార్లు అని కొందరు అనెదరు)

04. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిరశ్చ ॥

కుడిచేతితో ఎడమ అరచేతిపై, రెండు పాదముల మీద, శిరముపై నీళ్ళు చల్లుకొనవలెను.

05. ఇంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ, నాసికే శ్రోత్రే చ ॥ (అంగుష్ఠ-అనామికలతో) నేత్రములను, (అంగుష్ఠ-తర్జనులతో) ముక్కు రంధ్రములను, (అంగుష్ఠ-కనిష్ఠికలతో) చెవులను స్పృశింపవలెను.

06. అథాప ఉపస్పృశేత్ ॥ (పిదప అరచేతులను ముందు వెనుక భాగములను తుడువవలెను.)

ప్రాణాయామం:

ఓం భూః – ఓం భువః – ఓం సువః – ఓం మహః – ఓం జనః – ఓం తపః – ఓం సత్యం – ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ – ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

అర్ఘ్యప్రదానమ్: (ఈ క్రింది విధముగా సంకల్పము చెప్పి సూర్యభగవానునకు మూడు మార్లు అర్ఘ్యమును ఈయవలెను. ఉదయము మరియు మధ్యాహ్నము తూర్పు ముఖముగా నిలబడి, సాయంత్రము పశ్చిమ ముఖముగా కూర్చుండి, దోసిట్లో జలము తీసికొని సమంత్రకముగ పళ్ళెములో విడువవలెను. ఒకవేళ ముఖ్య కాలాతిక్రమణమైనచో సంకల్పపూర్వకముగా, ముందుగా ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇచ్చిన తర్వాతనే ప్రధానార్ఘ్యములను ఈయవలెను – సమయ నిర్దేశము సరిగా చేయలేము కావున కాలాతిక్రమణము కాకపోయినను ప్రాయశ్చిత్తార్ఘ్యము ఇచ్చుట ఉత్తమము)

దేశకాల సంకీర్తన పూర్వక సంకల్పము

శ్రీ గోవిన్ద! గోవిన్ద! గోవిన్ద! శుభాభ్యుదయార్థం చ శుభే శోభనే మంగళే ముహూర్తే శ్రీ శివశివశంభోరాజ్ఞయా ప్రవర్త మానస్య / శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః, ద్వితీయపరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, అష్టావింశన్మహాయుగే, కలియుగే, ప్రథమపాదే, అత్ర పృథివ్యాం,

జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (తాము ఉన్న ప్రదేశము "శ్రీశైలమునకు" ఏ దిక్కున ఉన్నదో - ఈశాన్య ప్రదేశే (కోస్తా జిల్లాలవారు) వాయువ్య ప్రదేశే (హైదరాబాదు ప్రాంతం వారు) ఆగ్నేయ దిగ్భాగే (మదరాసు ప్రాంతంవారు) కృష్ణా గోదావరీ ర్మధ్యదేశే (ఏ ఏ నదుల మధ్యన ఉన్నదో అవి మార్చుకొని చెప్పవలెను) శ్రీ మహాలక్ష్మీ నివాస స్వగృహే, / శోభనగృహే సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర చరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన (జరుగుచున్న సంవత్సరం, ఆయనము, ఋతువు, నెల, పక్షము, తిథి, వారము చెప్పవలెను.) ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే స్వస్తి శ్రీ.......... నామ సంవత్సరే, ఉత్తరాయణే / దక్షిణాయనే ....ఋతౌ, ...మాసే శుక్ల పక్షే / కృష్ణ పక్షే .... తిథౌ .... వాసరే శుభవాసరే శుభ నక్షత్రే శుభయోగే, శుభకరణే ఏవం గ్రహ గుణ విశేషణ విశిష్టాయాం ఆస్యాం శుభతిథౌ, శ్రీమాన్........... గోత్రః .... శర్మాభిధేయోహం శ్రీమతః ....గోత్రస్య .... శర్మాబిధేయస్య ఓం ఓం ఓం మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః (మాధ్యాహ్నిక-సాయం) సంధ్యాముపాసిష్యే. ఇతి సంకల్ప్య. (ఎడమ చేత ఉద్ధరిణితో పాత్రలోని నీటిని తీసుకుని కుడిచేతిలో పోసుకుని దేవతీర్థము ద్వారా పళ్లెములో వదలవలెను)

Kiron Type Institute

(ఒకవేళ ముఖ్య కాలాతిక్రమణమైనచో ముందుగా దిగువనీయబడినట్లుగా సంకల్పించి ప్రాయశ్చిత్తార్ఘ్య మును నీయవలెను. ఋగ్వేదులకు త్రికాల సంధ్యల యందు ప్రాయశ్చిత్తార్ఘ్యమునకు వేరు-వేరు మంత్రములు పేర్కొనబడినవి. ఈ మంత్రములతో కొందరు, మరికొందరు గాయత్రీ మంత్రముతోనే ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇచ్చు చున్నారు. కాని, ఇందుకు నిర్దేశింపబడిన ప్రత్యేక మంత్రముతో ముందుగా ప్రాయశ్చిత్యార్ఘ్యమును ఇచ్చుటయే ఉత్తమము. ఆ తర్వాతనే ప్రధాన అర్ఘ్యత్రయమును ఈయవలయునని గమనింపవలెను)

౦౹. ముఖ్య కాలాతిక్రమణ ప్రాతఃకాల ప్రాయశ్చిత్తార్ఘ్యము

ప్రాతః సంధ్యాంగ ముఖ్యకాలాతిక్రమణ దోష పరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానం కరిష్యే॥

యదద్యకచ్చేత్యస్య మంత్రస్య। కుత్స ఋషిః। సవితా దేవతా। గాయత్రీ ఛందః। ప్రాతః సంధ్యాంగ ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానే వినియోగః॥

"యదద్య కచ్చ వృత్రహన్నుదగా అభిసూర్య।
సర్వం తదింద్ర తే వశే॥" (అని ఒకసారి ప్రాయశ్చిత్త అర్ఘ్యమును ఈయవలెను)

(ఓం తత్సవితురిత్యస్య మంత్రస్య)
గాయత్ర్యాగాధిపుత్రో విశ్వామిత్రఋషిః –
సవితా దేవతా – గాయత్రీఛందః –
ప్రాతఃకాల సూర్యార్ఘ్య(ప్రాతః సంధ్యార్ఘ్య) ప్రదానం కరిష్యే॥ (3సార్లు)

"ఓం భూర్భువః స్వః। తత్స వితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥"
(అని ఇదే మంత్రమును పఠించుచు వరుసగా మూడుమార్లు అర్ఘ్యము నీయవలెను.
(నీటిని పళ్లెములో విడువవలెను)

02. ముఖ్య కాలాతిక్రమణ మాధ్యాహ్నిక ప్రాయశ్చిత్తార్ఘ్యము

మాధ్యాహ్నిక సంధ్యాంగ ముఖ్య కాలాతిక్రమణ దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానం కరిష్యే ॥

ప్రాతర్దేవీత్యస్య మంత్రస్య। అభితప ఋషిః సూర్యో దేవతా। త్రిష్టుప్ ఛందః।

మాధ్యాహ్నిక సంధ్యాంగ ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానే వినియోగః॥

"ప్రాతర్దేవీమదితిం జోహవీమి మధ్యందిన ఉదితా సూర్యస్య। రాయేమిత్రా వరుణా సర్వతాతేళే తోకాయ తనయాయ శం యోః॥" (అని ప్రాయశ్చిత్త అర్ఘ్యమును ఈయవలెను)

02. మాధ్యాహ్నిక సంధ్యాయాం ప్రథమ అర్ఘ్య ప్రదానము

హంసశ్శుచిషదిత్యస్య మంత్రస్య।

గౌతమపుత్రో వామదేవఋషిః। సూర్యో దేవతా। జగతీ ఛందః॥

మాధ్యాహ్నిక సంధ్యాంగ ప్రథమార్ఘ్య ప్రదానే వినియోగః।

"ఓం హంస శ్శుచిషద్వ సురన్తరిక్ష సద్ధో తావేదిష దతిథి ర్దురోణ సత్। నృష ద్వరసదృత సద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్॥" (ఇతి ప్రథమార్ఘ్యం)

మాధ్యాహ్నిక సంధ్యాయాం ద్వితీయార్ఘ్య మంత్రః.

ఆకృష్ణే నేత్యస్య మన్త్రస్య – హిరణ్యస్తూప ఋషిః। సవితాదేవతా। త్రిష్టుప్ ఛందః – సూర్యో దేవతా – మాధ్యాహ్నిక సంధ్యాంగ ద్వితీయ అర్ఘ్య ప్రదానే వినియోగః।

" ఓం ఆకృష్ణేన రజసా వర్తమానో నివేశ యన్నమృతం మర్త్యం చ।
హిరణ్య యేన సవితారథే నాఽఽదేవో యాతి భువనాని పశ్యన్॥ "
(ఇతి ద్వితీయార్ఘ్యం)

మాధ్యాహ్నిక సంధ్యాయాం తృతీయార్ఘ్య మంత్రః.

తత్సవితురిత్యస్య మంత్రస్య। గాధిపుత్రో విశ్వామిత్ర ఋషిః సవితా దేవతా। గాయత్రీ ఛందః మాధ్యాహ్నిక సంధ్యాంగ తృతీయార్ఘ్య ప్రదానే వినియోగః ॥

" ఓం భూర్భువః స్వః। తత్స వితుర్వరేణ్యం।
భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్॥ "
(ఇతి తృతీయార్ఘ్యం)

౦౩.ముఖ్యకాలాతిక్రమణ సాయంకాల ప్రాయశ్చిత్తార్ఘ్యము

సాయం సంధ్యాంగ ముఖ్య కాలాతిక్రమణ దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానం కరిష్యే॥

ఉద్ఘేదభీత్యస్య మంత్రస్య । కుత్స ఋషిః । సవితా దేవతా। గాయత్రీ ఛందః । సాయంసంధ్యాంగ ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానే వినియోగః

" ఉద్ఘేదభిశ్రుతా మఘం వృషభం నర్యాపసమ్।
అస్తార మేషి సూర్య॥ "(అని ప్రాయశ్చిత్త అర్ఘ్యము నీయవలెను)

౦౩. సాయంకాల అర్ఘ్య ప్రదానము

ఓం తత్సవితురిత్యస్య మంత్రస్య। గాధిపుత్రో విశ్వామిత్ర ఋషిః। సవితా దేవతా। గాయత్రీ ఛందః। సాయం సంధ్యార్ఘ్య ప్రదానే వినియోగః॥

" ఓం భూర్భువః స్వః తత్స వితుర్వ రేణ్యం।
భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్॥"

(అని ఇదే మంత్రమును పఠించుచు వరుసగా మూడుమార్లు అర్ఘ్యమునీయవలెను)

ఆత్మ ప్రదక్షిణము - పరిషేచనము

(త్రికాలములయందును ఒకేవిధముగా ఉండును)

(దోసిట్లో నీరు తీసికొని దిగువ మంత్రమును పఠించుచు ప్రదక్షిణము చేస్తూ చేతిలోని ఉదకమును (తన) చుట్టు విడువవలయును)



అసావాదిత్యో బ్రహ్మ
బ్రహ్మైవ సత్యం బ్రహ్మైవాహం।
యోసావాదిత్యో హిరణ్మయః
పురుష స్సఏవాహమస్మి

(అని పఠించి ఈ ఆదిత్యుడే పరబ్రహ్మము - అని లేదా సూర్యమండలమున ఇష్టదైవతమును కొంతతడవు ధ్యానింపవలెను)

ఉత్తిష్ఠదేవిగంతవ్యం పునరా గమనాయచ।
ప్రసీద దేవి తుష్టాత్వం ప్రవిశ్య హృదయం మమః॥

॥ద్విరాచమ్య॥

(స్మృత్వాచమనం కృత్వా॥ ప్రాణాయామ త్రయం కృత్వా ॥)

స్మృత్యాచమనము (స్మార్తాచమనము) : (2 సార్లు)

లక్షణం:- త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియా ణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥

01. త్రిరాచామేత్ హృదయఙ్గ మాభిరద్భిః ॥
జలమును తీసికొని స్వాహా, స్వాహా, స్వాహా అని మూడు మార్లు ఆచమించవలెను. జలము గొంతులోనికి దిగి హృదయస్థానము చేరినట్లు తోచిన తర్వాతనే మరల ఆచమింపవలెను. ఇట్లు ముమ్మారు ఆచమింపవలెను.

02. త్రిరోష్ఠౌ పరిమృజేత్ ॥ (ద్విరిత్యేకే)
పిదప (అంగుష్ఠమూలమున కుడి బొటనవ్రేలి క్రింది భాగముతో) పెదవులు మూడు సార్లు తుడుచుకొనవలెను. (రెండు సార్లు అని కొందరు చెప్పెదరు.)

03. సకృదుపస్పృశేత్ ॥ (ద్విరిత్యేకే)
మధ్యమ-అనామికలతో పెదవులు ఒకసారి తుడుచుకొనవలెను.(రెండుసార్లు అని కొందరు అనెదరు)

04. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిరశ్చ ॥
కుడిచేతితో ఎడమ అరచేతిపై, రెండు పాదముల మీద, శిరముపై నీళ్ళు చల్లుకొనవలెను.

05. ఇంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ, నాసికే శ్రోత్రే చ ॥
(అంగుష్ఠ-అనామికలతో) నేత్రములను, (అంగుష్ఠ-తర్జనులతో) ముక్కు రంధ్రములను, (అంగుష్ఠ-కనిష్ఠికలతో) చెవులను స్పృశింపవలెను.

06. అథాప ఉపస్పృశేత్ ॥ (పిదప అరచేతులను ముందు వెనుక భాగములను తుడువవలెను.)

ప్రాణాయామము:(3 సార్లు)

ఓం భూ - ఓం భువః - ఓం సువః - ఓం మహః - ఓం జనః - ఓం తపః - ఓం సత్యం - ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ - ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్।

తర్పణము[1]

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః (మాధ్యాహ్నిక/సాయం) సంధ్యార్ఘ్య తర్పణం కరిష్యే

(కూర్చొని తర్పణము చేయవలెను. దిగువ నామములు చెప్పుచు కుడిచేతిలో జలముపోసికొని దేవతీర్థము ద్వారా ఒక్కొక్క నామమునకు ఒకసారి తర్పణము విడువవలెను) (తర్పణమును ఒక పళ్లెములో వదలవలెను. సాయంకాలము నందు నిలబడి తర్పణమీయరాదు. కూర్చొని తర్పణము విడువవలెను. సాయంకాలము నీటిలోగాని, పళ్లెములోగాని తర్పణము విడువరాదు. నేలపైన (తొక్కని ప్రదేశము), రాతిపైన, తడిగుడ్డపైనను వదలవలెను.)

01. ప్రాతఃకాలము నందు -

01. సంధ్యాం తర్పయామి
02. గాయత్రీం తర్పయామి
03. బ్రాహ్మీం తర్పయామి
04. నిమృజీం తర్పయామి

02. మాధ్యాహ్నికము నందు -

01. సంధ్యాం తర్పయామి
02. సావిత్రీం తర్పయామి
03. రౌద్రీం తర్పయామి
04. నిమృజీం తర్పయామి

03. సాయంకాలము నందు -

01. సంధ్యాం తర్పయామి 02. సరస్వతీం తర్పయామి
03. వైష్ణవీం తర్పయామి 04. నిమృజీం తర్పయామి

(॥ ఆచమ్య ॥ స్మృత్యాచమనం కృత్వా ॥)

లక్షణం: - త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియా ణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥

01. త్రిరాచామేత్ హృదయఙ్గ మాభిరద్భిః ॥

జలమును తీసికొని స్వాహా, స్వాహా, స్వాహా అని మూడు మార్లు ఆచమించవలెను. జలము గొంతులోనికి దిగి హృదయస్థానము చేరినట్లు తోచిన తర్వాతనే మరల ఆచమింపవలెను. ఇట్లు ముమ్మారు ఆచమింపవలెను.

02. త్రిరోష్ఠౌ పరిమృజేత్ ॥ (ద్విరిత్యేకే)

పిదప (అంగుష్ఠమూలమున కుడి బొటనవ్రేలి క్రింది భాగముతో) పెదవులు మూడు సార్లు తుడుచుకొనవలెను. (రెండు సార్లు అని కొందరు చెప్పెదరు.)

03. సకృదుపస్పృశేత్ ॥ (ద్విరిత్యేకే)

మధ్యమ-అనామికలతో పెదవులు ఒకసారి తుడుచుకొనవలెను.(రెండుసార్లు అని కొందరు అనెదరు)

04. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిరశ్చ ॥

కుడిచేతితో ఎడమ అరచేతిపై, రెండు పాదముల మీద, శిరముపై నీళ్ళు చల్లుకొనవలెను.

05. ఇంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ, నాసికే శ్రోత్రే చ ॥
(అంగుష్ఠ-అనామికలతో) నేత్రములను, (అంగుష్ఠ-తర్జనులతో) ముక్కు రంధ్రములను, (అంగుష్ఠ-కనిష్ఠికలతో) చెవులను స్పృశింపవలెను.

06. అథాప ఉపస్పృశేత్ ॥
(పిదప అరచేతులను ముందు వెనుక భాగములను తుడువవలెను.)

(సంధ్యోపాసన - ఉత్తరభాగము)

గాయత్రీ ఆవాహనము

(త్రికాలసంధ్యలయందు ఒకేవిధముగా నుండును)

ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ – అగ్నిర్దేవతా। బ్రహ్మ ఇత్యార్షమ్।
గాయత్రం ఛన్దం పరమాత్మం స్వరూపమ్।
సాయుజ్యం వినియోగమ్॥
ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మ సమ్మితమ్।
గాయత్రీం ఛందసాం మా తేదం బ్రహ్మ జుషస్వమే॥
యదహ్నాత్ కురుతేపాపం తదహ్నాత్ ప్రతి ముచ్యతే
యద్రాత్రియాత్ కురుతే పాపం తద్రాత్రియాత్ ప్రతి ముచ్యతే ।
సర్వవర్ణే మహాదేవి సంధ్యా విద్యే సరస్వతి ।
అజరే అమరే దేవి సర్వదేవి నమోఽస్తుతే.
హృత్పద్మమధ్యే పురుషం ప్రమాణం
సత్యాత్మకం సర్వజగత్స్వరూపమ్।
ద్యాయామి నిత్యం పరమాత్మ సంజ్ఞం
చిద్రూపమేకం వచసామ గమ్యమ్॥

ఓజో౽సి సహో౽సి బలమసి భ్రాజో౽సి
దేవానాం ధామనామాసి
విశ్వమసి విశ్వాయుః సర్వమసి సర్వాయు రభిభూరోమ్॥
(రెండు చేతులను దోసిలొగ్గి దేవిని తనలోనికి ఆహ్వానించునట్లు చేతులు తనవైపునకు త్రిప్పుకొనవలయును)

01. గాయత్రీ మావాహయామి 02. సావిత్రీ మావాహయామి,
03. సరస్వతీ మావాహయామి 04. ఛందర్ షీ నావాహయామి,
05. శ్రియ మావాహయామి, 06. బల మావాహయామి

గాయత్ర్యా గాయత్రీచ్ఛన్దో విశ్వామిత్ర ఋషిః సవితా దేవతా గాయత్రీ ఛందః (నమస్కరించవలెను) అగ్నిర్ముఖం। (కుడిచేతితో ముఖము తాకవలెను) బ్రహ్మ శిరో। (శిరస్సుపై తాకవలెను) విష్ణుర్ హృదయం। (హృదయమును తాకవలయును) రుద్రశ్శిఖా। (తలవెనుక భాగము (శిఖ)ను తాకవలెను) పృధివీయోనిః। (బొడ్డు క్రింది భాగమును తాకవలెను) ప్రాణాపాన వ్యానోదాన సమానా సప్రాణా శ్వేతవర్ణా సాంఖ్యాయనస గోత్రా గాయత్రీ చతుర్వింశత్యక్షరా త్రిపదా షట్కుక్షిః పంచశీర్షోపనయనే వినియోగః

ఆబ్రహ్మ లోకాదాశేషాత్ ఆలోకా లోక పర్వతాత్।
యేవసంతి ద్విజాదేవాః తేభ్యో నిత్యం నమో నమః॥
ఆపసర్పంతుతె భూతాః యేభూతా భువిసంస్థితాః।
యేభూతా విఘ్నకర్తారః తేగచ్ఛంతు శివాజ్ఞయా॥

ఆసన మంత్రస్య పృధివ్యాః మేరుపృష్ఠఋషిః -
సుతలం ఛంధః - కూర్మో దేవతా - ఆసనేవినియోగః.
పృధివిత్వయాధృతా లోకాః దేవిత్వం విష్ణునాధృతా।
త్వంచధారయ మాందేవి పవిత్రం కురుచాననం॥

గాయత్రీజప సంకల్పము

(॥ శ్రౌతాచమనం కృత్వా ॥ ప్రాణాయామత్రయం కృత్వా ॥)

శ్రౌతాచమనం కృత్వాః

శ్రౌతాచమన లక్షణము:-

శ్లో॥ దేవ్యాః పాదైః త్రిభిః పీత్వా అబ్లింగైర్నవభిః స్పృశేత్।
సప్తవ్యాహృతి సంయుక్తా గాయత్రీ త్రిపదా శిరః॥

-- "దేవ్యాః పాదైః త్రిభిః పీత్వా" అనగా --

01. ఓం తత్సవితుర్వరేణ్య-(ం)గ్గ్- స్వాహా ॥
02. ఓం భర్గో దేవస్య ధీమహి స్వాహా ॥
03. ఓం ధియో యో నః ప్రచోదయాత్ స్వాహా ॥

(అని ఈ మూడు మంత్రముల చేత ముమ్మారు చేతిలో జలమును తీసికొని ఆచమింప వలయును.)

-- "అబ్లింగైర్నవభిః స్పృశేత్" అనగా --

04. ఆపోహిష్ఠా మయోభువః అని అరచేతులు నీటితో తుడుచుకొనవలెను.
05. తాన ఊర్జే దధాతన ''
06. మహేరణాయ చక్షసే(అని కుడిచేతి బొటనవ్రేలిని నీటిలో ముంచి ఎడమనుండి
07. యోవ శ్శివతమో రసః(కుడికి రెండు పెదవులను వేర్వేరుగ తుడుచుకొనవలెను.

08. తస్య భాజయతేహ నః (అని రెండుమార్లు దర్భలతో లేదా కుడిచేతిౖవేళ్ళతో

09. ఉశతీ రివ మాతరః (శిరమున నీరు చల్లుకొనవలెను.

10. తస్మా ఆరజ్గ మామ వః

(అని కుడిచేత ఎడమ చేతిని నీటితో ప్రోక్షించుకొనవలెను.

11. యస్యక్షయాయ జిన్వథ

(అని రెండు పాదముల మీద నీరు ప్రోక్షించుకొనవలెను.

12. ఆపోజనయథా చ నః (అని శిరమున జలమును చల్లుకొన వలయును.

– "సప్తవ్యాహృతి సంయుక్తా గాయత్రీ త్రిపదా శిరః" అనగా––

13. ఓం భూః (అని కుడిచేతి వ్రేళ్ళను ముడిచి మొదళ్ళతో

(గడ్డము (గదువ)ను స్పృశింపవలెను

14. ఓం భువః (అని అంగుష్ఠ–తర్జనులతో ఎడమ ముక్కు పుటమును

15. ఓ(గ్)ం సువః తర్వాత కుడిముక్కు పుటమును తాకవలెను.

16. ఓం మహః (అని అంగుష్ఠ – అనామికలతో ఎడమ కన్ను

17. ఓం జనః (తర్వాత కుడి కన్ను తాకవలెను.

18. ఓం తపః (అని అంగుష్ఠ – అనామికలతో ఎడమచెవిని

19. ఓ(గ్)ం సత్యమ్ (తర్వాత కుడిచెవిని తాకవలెను.

20. ఓం తత్స వితుర్వరేణ్యమ్ (అని అంగుష్ఠ–కనిష్ఠలతో నాభిని తాకవలెను.

21. ఓం భర్గో దేవస్య ధీమహి (అని కుడిచేతితో హృదయమును తాకవలెను.

22. ఓం ధియో యో నః ప్రచోదయాత్

(అని కుడిచేతివ్రేళ్ళతో శిరమును తాకవలెను.

23. ఓ మాపో జ్యోతి రసో మృతమ్ (అని ముకుళ హస్తముతో కుడి భుజమును

24. ఓం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్

(ఆ తర్వాత ఎడమ భుజమును తాకవలెను.

++ఇది శ్రౌతాచమనము. దీనిని శ్రుత్యాచమనము అనియు అందురు. దీని వినియోగము సంధ్యావందనములో గాయత్రీ మంత్ర జపమునకు పూర్వమందును, పరమందును ఉండును.

-- శ్రౌతాచమనాంతరం ప్రాణాయామ త్రయం కృత్వా ॥ --

ప్రాణాయామః(3సార్లు)

ఓం భూ - ఓం భువః - ఓం సువః - ఓం మహః - ఓం జనః - ఓం తపః - ఓం సత్యం - ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ - ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్।

లఘు సంకల్పము

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః (మాధ్యాహ్నిక-సాయం) సంధ్యాంగ (దశ / అష్టోత్తరశత / సహస్ర) గాయత్రీ మహామంత్ర జపం కరిష్యే। । (అని ఉద్ధరిణితో నీరు తీసుకొని కుడిచేతి ద్వారా పళ్ళెములో విడువవలెను)

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥

గాయత్రీధ్యానం.

ఆయాత్విత్యనువాకస్య - వామదేవఋషిః - అనుష్టుప్ ఛందః - గాయత్రీ దేవతా - గాయత్ర్యా వాహనేవినియోగః॥

ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మ సమ్మితమ్। గాయత్రీం ఛందసాం మా తేదం బ్రహ్మ జుషస్వమే ॥ యదహ్నాత్ కురుతేపాపం తదహ్నాత్ ప్రతి ముచ్యతే। యద్రాత్రియాత్ కురుతే పాపం తద్రాత్రియాత్ ప్రతి ముచ్యతే। సర్వవర్ణే మహాదేవి సంధ్యా విద్యే సరస్వతి। అజరే అమరే దేవి సర్వదేవి నమోఽస్తుతే। హృత్పద్మమధ్యే పురుషం ప్రమాణం సత్యాత్మకం సర్వజగత్ స్వరూపమ్। ద్యాయామి నిత్యం పరమాత్మసంజ్ఞం చిద్రూపమేకం వచసామ గమ్యమ్॥ ఓజోఽసి సహోఽసి బలమసి భ్రాజోఽసి దేవానాం ధామనామాసి। విశ్వమసి విశ్వాయుః సర్వమసి సర్వాయుః రభిభూరోమ్॥ 01. గాయత్రీ మావాహయామి, 02. సావిత్రీ మావాహయామి, 03. సరస్వతీ మావాహయామి, 04. ఛందర్ షీ నావాహయామి, 05. శ్రియ మావాహయామి, 06. బల మావాహయామి॥ సావిత్ర్యా ఋషిః విశ్వామిత్రః - దేవీగాయత్రీ ఛందః సవితాదేవతా గాయత్రీ మంత్రజపే వినియోగః.

ఓం ప్రణవస్యఋషి ర్బ్రహ్మ - దైవీగాయత్రీ ఛందః - పరమాత్మా దేవతా - భూరాది సప్త వ్యాహృతీనాం - అత్రి భృగు కుత్స వసిష్ఠ గౌతమ కాశ్యప ఆంగీరస ఋషయః। గాయత్ర్యుష్ణి గనుష్టు బ్బృహతీపఙ్క్తి త్రిష్టు బ్జగత్యః ఛందాంసి। అగ్నివాయ్వర్క వాగీశ వరుణేంద్ర విశ్వే దేవా దేవతాః। సావిత్ర్యా

ఋషిః విశ్వామిత్ర దేవీగాయత్రీ ఛన్దః - సవితాదేవతా - గాయత్రీశిరసః - బ్రహ్మ ఋషిః - అనుష్టుప్ ఛందః - పరమాత్మా దేవతా - ప్రాణాయామే వినియోగః॥

దశ ప్రాణాయామం కృత్వా ప్రాతః॥ (మాధ్యాహ్నిక సాయం) సంధ్యా గాయత్రీ మహా మంత్ర జపం కరిష్యే.

01. ఓం భూః పాదాభ్యాం నమః
(రెండు చేతులతో రెండు పాదముల పైభాగము తాకవలెను)

02. ఓం భువః జానుభ్యాం నమః (రెండు చేతులతో రెండు మోకాళ్ల తాకవలెను)

03. ఓం స్వః కటిభ్యాం నమః (రెండు చేతులతో రెండు చట్టలు తాకవలెను)

04. ఓం మహః నాభ్యై నమః (కుడిచేతితో బొడ్డును తాకవలెను)

05. ఓం జనః హృదయాయ నమః (కుడిచేతితో హృదయమును తాకవలెను)

06. ఓం తపః కంఠాయ నమః (కుడిచేతితో కంఠమును తాకవలెను)

07. ఓం సత్యం లలాటాయ నమః (కుడిచేతితో నుదురును తాకవలెను)

అథ కరాంగన్యాసః.

ఓం తత్సవితుః - బ్రహ్మాత్మనే - అంగుష్ఠాభ్యాం నమః
(రెండుఅరచేతులలో చూపుడు వ్రేలితో బొటనవ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)

ఓం వరేణ్యమ్ - విష్ణ్వాత్మనే - తర్జనీభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో చూపుడు వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)

ఓం భర్గో దేవస్య - రుద్రాత్మనే - మధ్యమాభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో మధ్య వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)


ఓం ధీమహి - సత్యాత్మనే - అనామికాభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో ఉంగరపు వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)

కరన్యాస, అంగన్యాసాది చిత్రములు

కరన్యాసము



అంగన్యాసము (హృదయాదిన్యాసము)



(1) (2) (3) (4)

(5) (6) (6అ) (7)

(1) హృదయాయ నమః (2) శిరసేస్వాహా (3) శిఖాయైవషట్ (4) కవచాయ హుమ్ (5) నేత్రత్రయాయ వౌషట్ (6, 6అ) అస్త్రాయఫట్ (7) దిగ్బంధః

ఓం ధియో యో నః - జ్ఞానాత్మనే - కనిష్ఠి కాభ్యాం నమః

(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో చిటికెన వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)

ఓం ప్రచోదయాత్ - సర్వాత్మనే - కరతలకరపృష్ఠాభ్యాం నమః

(కుడిచేతి వ్రేళ్ళతో ఎడమచేతి వ్రేళ్ళను, ఎడమ చేతి వ్రేళ్ళతో కుడిచేతి వ్రేళ్ళను తుడుచుకొనవలెను)

అథ అంగన్యాసః.

ఓం తత్సవితుః - బ్రహ్మాత్మనే - హృద యాయ నమః

(కుడిచేతివ్రేళ్ళతో హృదయమును తాకవలెను)

ఓం వరేణ్యమ్ - విష్ణ్వాత్మనే - శిరసే స్వాహా

(కుడిచేతివ్రేళ్ళతో శిరస్సును తాకవలెను)

ఓం భర్గో దేవస్య - రుద్రాత్మనే - శిఖాయై వౌషట్

(కుడిచేతివ్రేళ్ళతో శిఖను తాకి ఎడమ అరచేతిలో కొట్టి శబ్దము చేయవలెను)

ఓం ధీమహి - సత్యాత్మనే - కవచాయహుమ్

(కుడిచేతేవ్రేళ్ళతో ఎడమభుజమును ఎడమచేతివ్రేళ్ళతో కుడిభుజమును తాకవలెను)

ఓం ధియో యో నః - జ్ఞానాత్మనే - నేత్రత్రయాయ వషట్

(కుడిచేతి వ్రేళ్ళతో కన్నులను తాక వలెను)


ఓం ప్రచోదయాత్ - సర్వాత్మనే - అస్త్రాయఫట్

(కుడిచేతిని శిరస్సు చుట్టును త్రిప్పి, ఎడమచేతిలో కొట్టి శబ్దము చేయవలెను)

ఓం భూర్భువ స్సువరో మితి దిగ్బంధః ॥ (జపమునకు ముందు దిగ్బంధః అని చెప్పాలి.- మధ్యవ్రేళ్ళను రెంటిని లంకెగావేసి తనవైపునకు లాగవలెను) (~~జపానంతరము దిగ్విమోకః అని చెప్పి రెండు మధ్యవ్రేళ్ళను మెలికవేసి విప్పివేయవలెను~~)

॥ ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు. ॥


1) సుముఖమ్






2) సంపుటమ్

3) వితతమ్





4) విస్తృతమ్


5) ద్విముఖమ్





6) త్రిముఖమ్


7) చతుర్ముఖమ్






8) పంచముఖమ్


9) షణ్ముఖమ్





10) అధోముఖమ్

11) వ్యాప-
కాంజలిమ్





12) శకటమ్

(1)ముద్రాప్రదర్శనము గాయత్రీ పునశ్చరణచేయువారికే అని కొందరిమతము. ఎవరికి వారు తమ సంప్రదాయమును అనుసరించుట మంచిది.

ధ్యానమ్

(రెండుచేతులను జోడించి నమస్కరించుచు గాయత్రీదేవిని ధ్యానించవలయును)

శ్లో॥ ముక్తా విద్రుమ హేమనీలధవళ చ్ఛాయై ర్ముఖైస్త్రీక్షణైః।
యుక్తా మిందుకలా నిబద్ధ రత్నమకుటాం తత్వార్థ వర్ణాత్మికామ్॥
గాయత్రీం వరదాభయాం కుశకశా శ్శూలం కపాలం గదాం।
శంఖం చక్ర మథారవింద ముకుళం(యుగళం)
హస్తై ర్వహంతీం భజే॥

శ్లో॥ ధ్యేయస్సదా సవితృమండలం మధ్యవర్తీ నారాయన
స్సరసిజాసన సన్నివిష్టః। కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయ వపుర్ధృత శంఖ చక్రః॥

గాయత్రీ మంత్రార్థ శ్లోకము

శ్లో॥ యోదేవ స్సవితా ఽస్మాకం ధియో ధర్మాదిగోచరాః ।
ప్రేరయేత్తస్య యద్భర్గః తద్వరేణ్య ముపాస్మహే ॥

(1)ముద్రాప్రదర్శనము గాయత్రీ పునశ్చరణచేయువారికే అని కొందరిమతము. ఎవరికి వారు తమ సంప్రదాయమును అనుసరించుట మంచిది.


ముద్రాః ప్రదర్శనము(1)

సుముఖం(1) సంపుటం చైవ(2) వితతం(3) విస్తృతం తథా(4)।
ద్విముఖం(5) త్రిముఖం చైవ(6) చతుః(7) పంచముఖం తథా(8)॥
షణ్ముఖో(9) (అ)ఽధోముఖం చైవ(10) వ్యాపకాఽంజలికం
తథా(11) । శకటం(12) యమపాశం చ(13) గ్రధితం(14)

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్


13) యమపాశమ్






14) గ్రథితమ్

15) సమ్ముఖోన్ముఖమ్





16) ప్రలంబమ్

17) ముష్టికమ్





18) మత్స్యః

19) కూర్మః





20) వరాహకమ్

21) సింహాక్రాంతమ్






22) మహాక్రాంతమ్

23) ముద్గరమ్



